గంగదేవమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

గంగదేవమ్మ ఆలయంలో మాజీ మంత్రి పూజలు

నాగారం, ఏప్రిల్ 29 : మండలంలోని నాగారం బంగ్లాలో జరుగుతున్న గంగ దేవమ్మ పండుగలో సోమవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఎంపీపీ కూరం మణీవెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, నాయకులు కల్లేపల్లి ఉప్పలయయ్య, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, మల్లేశ్, అనిల్, వెంకన్న, బెల్లి నరేశ్, కిరణ్, మురళి, అంజయ్య పాల్గొన్నారు.

మోడల్ కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ వెంకట్రావ్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట, ఏప్రిల్ 29 : జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి మాట్లాడారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థులు ఖరారు కానున్నారని, ఎలాంటి ప్రలోభాలు జరుకుండా కోడ్‌ను అమలు చేయాలని సూచించారు. సువిధ పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. అభ్యర్థులు కొన్ని వాహనాలకు మాత్రమే పర్మిషన్ తీసుకొని అదనపు వాహనాలను ప్రచారానికి వినియోగిస్తున్నారని అలాంటి వాటిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే ప్రకటనలు, వార్తలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంలో పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ మే 2న విడుల అవుతుందని, అప్పటి నుంచి 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, మే 27 పోలింగ్, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని చెప్పారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీస్ , సెక్టార్ అధికారులు ముందుగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలన్నారు. అభ్యర్థుల సమావేశాలు, ర్యాలీలను వీడియో తీయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, ఆర్‌డీఓ వేణుమాధవ్, డీఎఫ్‌ఓ సతీశ్‌కుమార్, సీపీఓ కిషన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

కోదాడ బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమాదేవి

నూతనకల్, ఏప్రిల్ 29 : పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆదేశించారు. మండలంలోని మాచనపల్లి, లింగంపల్లి, బిక్కుమళ్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేయాలని, వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయన వెంట డీటీ శ్రీధర్, ఆర్ఐ ప్రసాద్, బీఎల్ ఓలు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కోదాడ రూరల్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల కోసం పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం తగిన సౌకార్యాలు కల్పిస్తామన్నారు. ఆమె వెంట మున్సిపల్ అధికారులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 29 : ప్రజలు చెమటోడ్చి సంపాదించిన డబ్బును జీఎస్టీ పేరుతో, పన్నుల రూపంలో లాక్కుంటున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కొద్ది మంది పెట్టుబడిదారులకు కట్టబెడుతూ ప్రజలను మోసం చేస్తున్నదని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నదన్నారు. మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్దిపొందాలని చూస్తుందన్నారు. బీజేపీని ఓడించి మోదీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, నాయకులు కామల్ల నవీన్, పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఏసీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 29 : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటంలో ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. బాధితురాలు కొంతకాలంగా ఎస్.లింగోటంలోని జియోఫాస్ట్ అగర్‌బత్తి పరిశ్రమలో పని చేస్తూ బంధువుల ఇంటి వద్ద ఉంటుంది. గతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి తిరుపతి విష్ణు ఇంట్లోకి ప్రవేశించి సదరు మహిళపై లైంగికదాడి చేసి ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు. దాంతో ఆమె ఎవరికీ చెప్పలేదు. ఇలా పలు మార్లు వేధించినప్పటికీ ఆమె బరించింది. ఆదివారం ఉదయం మహిళ పరిశ్రమకు నడుచుకుంటూ వెళ్తుండగా విష్ణు బైక్‌పై వచ్చి బలవంతంగా బైక్‌పై ఎక్కించుకొని తీసుకెళ్లి మరోసారి లైంగికదాడికి పాల్పడ్డాడు. సోమవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ దర్యాప్తు జరుపుతున్నట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గరిడేపల్లి, ఏప్రిల్ 27 : గరిడేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఎల్‌బీనగర్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రావిరాల నగేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున ఆ ఫీడర్‌కు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ ఫీడర్ పరిధిలోని ఎల్‌బీనగర్, కోదండరామాపురం గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

కంచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్ : రాజానాయక్‌తండాలో ఉపాధిహామి కూలీలను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ జీడి భిక్షం కోరారు. సోమవారం మండలంలోని రాజానాయక్‌తండాలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తండాలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఉపాధి హామీ కూలీలు, హమాలీలతో మాట్లాడి.. కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ లునావత్ శాంతాబాయి, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు మాలి అనంతరెడ్డి, సంకరమద్ది రమణారెడ్డి, గొర్ల గన్నారెడ్డి, కాటసాని వెంకట్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, కిషన్ సింగ్, తిరుమల్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్

పెన్‌పహాడ్ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేసిందని పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్‌తో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, పొదిల నాగార్జున, కొండ జానకిరాములు, ఎగ్గడి మురళి, షరీఫొద్దీన్, కొండ సతీశ్, మాధవరావు, జూలకంటి వెంకటరెడ్డి, లింగయ్య, చెరువు సత్యం పాల్గొన్నారు.

చందుపట్లలో బీఆర్ఎస్ ప్రచారం

చివ్వెంల : మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో జడ్పీటీసీ భూక్య సంజీవనాయక్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, నాయకులు గోవిందర్‌రెడ్డి, హనుమంతరావు, నాగునాయక్, చాంప్లానాయక్, అనిల్‌నాయక్, సైదులు, సత్యం, వీరస్వామి, సురేశ్, చంటి పాల్గొన్నారు.

మోసపోతే గోసపడుతాం

ఆత్మకూర్.ఎస్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలను నమ్మి మరోసారి మోస పోతే గోస పడతామని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తూడి నరసింహారావు అన్నారు. సోమవారం మండలంలోని మిడతనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అబద్ధాలతో అధికారంలోకి వచ్చి తర్వాత ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మార్యాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బి.రాజేంద్రప్రసాద్, ముద్దం కృష్ణారెడ్డి, నేరెళ్ల వెంకన్న, బద్దం వెంకటరెడ్డి, పరశురాం, గునగంటి భిక్షం, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

చివ్వెంల : చందుపట్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్.ఎస్ : మిడతనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు

ఆహారాన్ని వృథా చేయొద్దు

- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 29 : ఆహారాన్ని వృథా చేయకుండా ఆకలితో ఉన్న వారికి అందించి వారి కడుపు నింపాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి కోరారు. ప్రపంచ ఆహార వృథా నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలో వాల్ పోస్టర్లను లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణ పరిసర ప్రాంత ప్రజలు నిర్వహించే శుభకార్యాల్లో ఆహార పదార్థాలు మిగిలి పోయినట్లయితే వెంటనే లయన్స్ క్లబ్ వారికి సమాచారం అందించాలన్నారు. వాటిని తీసుకెళ్లి అవసరమైన వారికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్‌రావు, గుండా సత్యనారాయణ, యూసుఫ్, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, చిలకరాజు శ్రీను, ప్రభాకర్, నటరాజ్, కొత్త లక్ష్మణ్ పాల్గొన్నారు.

చెరువు శిఖం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, ఏప్రిల్ 29 : చెరువు శిఖం భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాల సరిహద్దులో గల వేములూరు ప్రాజెక్ట్ (యాతవాకిళ్ల చెరువు)లో కొంత మంది ప్రొక్లేన్లు, డోజర్‌ల ద్వారా మట్టిని తరలిస్తూ.. శిఖం భూములను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రాజెక్టు విస్తీర్ణం 1600 ఎకరాలు కాగా ఇప్పటికే సుమారు 600 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైందని పేర్కొన్నారు. ఈ చెరువు కింద సుమారు ఐదు వేల ఎకరాల ఆయకట్టు ఉందని, చెరువుపై ఆధారపడి వేలాది మంది మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. చెరువు ఆక్రమణలను అరికట్టి వారికి జీవనోపాధి కల్పించాలని కోరారు. సమావేశంలో మత్స్య సంఘం మాజీ అధ్యక్షుడు ఈద నాగేశ్వర్‌రావు, నాయకులు తిరుపతయ్య, సైదులు, సతీశ్, రామకృష్ణ, ఆదాం, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్

కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

హుజూర్‌నగర్, ఏప్రిల్ 29 : మేడే వేడుకలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని రైస్‌మిల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ కేవీ నాయకులు శ్రీను, వెంకన్న, రామయ్య, బాలకృష్ణ, వీరబాబు, కోటేశ్వర్‌రావు, నరసింహారావు, లింగయ్య, వీరబాబు పాల్గొన్నారు.

ఎండల్లో హాయిగా..

ఈత కొడుతూ సేద తీరుతున్న యువకులు, చిన్నారులు

అర్వపల్లి, ఏప్రిల్ 29 : జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వేడి, ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఈత కొట్టేందుకు బావుల్లో నీరు లేక పోవడంతో స్విమ్మింగ్‌పూల్‌ను ఆశ్రయిస్తున్నారు. అర్వపల్లి శివారులో యాగానందం అనే రైతు తన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన రెండు ఈత కొలనులలో ఈత కొడుతూ సేద తీరుతున్నారు. చిన్న పిల్లలు ట్యూబులు, ప్లాస్టిక్ సీసాలు, పరికరాలతో ఈత నేర్చుకుంటున్నారు.

ముగిసిన ఎడ్ల పందేలు

మఠంపల్లి, ఏప్రిల్ 29 : శుభవార్త దేవాలయ తిరుణాళ్ల సందర్భంగా శుభోదయ యూత్ ఆధ్వర్యంలో మాన్‌ఫోర్ట్ స్కూల్లో నిర్వహిస్తున్న ఎద్దుల బండలాగు పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఆదివారం రాత్రి నిర్వహించిన వివిధ విభాగాల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు అందించారు. సోమవారం జరిగిన సీనియర్ విభాగంలో అఖండ సినిమాలో నటించిన ఎద్దుల జత (హిట్లర్, యోగానంద్) పాల్గొన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పోటీలను తిలకించారు. కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ ఫసల, బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి, శుబోదయ యూత్ అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి, యువజన సంఘం సభ్యులు ఆదూరి కిశోర్‌రెడ్డి, ఆదూరి మధుసూదన్‌రెడ్డి, గాదె మర్రెడ్డి, టీఆర్ బాలశౌరెడ్డి, రాయ భాస్కర్‌రెడ్డి, గాదె విక్టర్‌రెడ్డి పాల్గొన్నారు.

బండ లాగుడు పోటీలో పాల్గొన్న అఖండ సినిమాలో నటించిన ఎద్దులు

దాతల సహకారం అభినందనీయం

- మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావు

కోదాడ రూరల్, ఏప్రిల్ 29 : మాలధారులకు నిత్యాన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మాలధారులకు దాతల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు మద్దోజు రంజిత్‌కుమార్, బస్వోజు సీతారావమ్మ, సూర్యప్రకాశ్, శోభారాణి, తంగెళ్లపల్లి జనార్దనాచారి, నవ్య, మల్లెల అనంతాచారి, ఆలయ పూజారి కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ సేవలు విస్తరించాలి

- క్లబ్ జోన్ చైర్మన్లు లక్ష్మణ్, శ్రీలత

నేరేడుచర్ల, ఏప్రిల్29 : వాసవి, వనితా క్లబ్ సేవలు మరింత విస్తరించాలని క్లబ్ జోనల్ చైర్మన్లు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతాకోటేశ్వర్‌రావు సూచించారు. సోమవారం స్థానిక వాసవి, వనితా క్లబ్‌లను వారు సందర్శించారు. సేవా కార్యక్రమాల పనితీరుపై సమీక్షలు నిర్వహించి రికార్డులు తనిఖీ చేశారు. జోన్ చైర్మన్ కొత్తా లక్ష్మణ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతులను అభినందించారు. పేద మహిళలకు నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్‌రావు, సభ్యులు పొతుగంటి సత్యనారాయణ, మధు, నటరాజు, గోపాలకృష్ణ, పరమేశం, రాము, కోటేశ్వరరావు, కిరణ్ పాల్గొన్నారు.

అనుమానితుల సమాచారం అందించాలి : ఎస్ఐ

కోదాడ రూరల్, ఏప్రిల్29: లాడ్జీలకు రాత్రివేళల్లో వచ్చే అనుమానితులు, అపరిచితుల సమాచారం పోలీసులకు అందించాలని పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి లాడ్జి యజమానులకు సూచించారు. సోమవారం పట్టణంలోని లాడ్జీలను తనిఖీ చేశారు. లాడ్జీలకు వచ్చే వారి ఆధార్‌తో పాటు ఇతర వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన 8 మందిపై కేసు

నాగారం, ఏప్రిల్ 29 : మండలంలోని ఫణిగిరి గ్రామ పరిధిలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపేందుకు యత్నించిన 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మహబూబ్‌నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన 8 మంది ఆలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపేందుకు రాగా ఆలయ అర్చకులు కూరేశం సంతోశ్‌కుమార్ ఆచార్యులు, ఆలయ మాజీ చైర్మన్ సుభాశ్‌రెడ్డి సహకారంతో గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఆలయ చైర్మన్ గట్టు లక్ష్మీనర్సింహరావు ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ

- ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి ప్రభాకర్

సమావేశంలో మాట్లాడుతున్న నిమ్మల ప్రభాకర్

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 29 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నదని ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించిన సంఘం ప్రాంతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను దోచుకునేందుకు కార్పొరేట్ శక్తులకు అవకాశం ఇస్తున్నదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వారి భూముల నుంచి రైతును వెల్లగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు దంతాల రాంబాబు, గౌరవాధ్యక్షుడు చామల అశోక్‌కుమార్, టైలరింగ్ యూనియన్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, వాడపల్లి వెంకన్న పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో నేరేడుచర్ల విద్యార్థికి గోల్డ్ మెడల్

బంగారు పతకం సాధించిన గమన్‌రెడ్డి

నేరేడుచర్ల, ఏప్రిల్ 29 : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇటీవల నిర్వహించిన అండర్ 25 కిలోల ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో నేరేడుచర్ల పట్టణానికి చెందిన కొణతం గమన్‌రెడ్డి బంగారు పతకం సాధించాడు. గమన్‌రెడ్డి ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 6 పతకాలు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బంగారు పతకం సాధించిన గమన్‌రెడ్డిని సోమవారం నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, బంధువులు అభినందించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోదీ

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్

సమావేశం లో మాట్లాడుతున్న కంబాల శ్రీనివాస్

హుజూర్‌నగర్, ఏప్రిల్ 29 : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. రైతులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. యువతకు ఉపాధి కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచిందని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నదని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు రాములు, సూర్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు. సైదిరెడ్డి, ధనరాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యోగానందచార్యులు

అర్వపల్లి, ఏప్రిల్ 29 : అమ్మ ఒడి, చిరునవ్వు ఫౌండేషన్ సూర్యనాయక్ తండా ఆధ్వర్యంలో నేస్తమా యూత్ సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరూరి యోగానందచార్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మోరపాక సత్యం, నాయకులు బన్నీ, రాంబా